ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 11 అక్టోబరు, 2024 | పేజీలు :6


## పరిహారం మంజూరు కోసం సత్వర విచారణ




# ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



### కలెక్టర్ ఆదేశాలు

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధిః** కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రభుత్వ ప్రిన్సిపాల్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. కళాశాలకు విద్యార్థులు హాజరయ్యేలా వారికి అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. గురువారం జిల్లాలోని ప రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లాలో ఇంటర్మీడియట్ తరగతులలో ఉత్తీర్ణతశాతం రాష్ట్రంలో చివరిస్థానంలో ఉందని, ఈ సంవత్సరం ఉత్తీర్ణతశాతం పెంచేలా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధులు కావడానికి ప రత్యేక తరగతులు నినర్వహించాలని, విద్యార్థుల హాజరు విషయంలో ఆయా సబ్ కలెక్టర్, ఆర్డీఓల సహకారం తీసుకోవాలన్నారు. ఐఐటీలో అడ్మిషన్లు పొందేలా విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. ఆర్టీసీ బస్సుల విషయంలో ఆర్ఎంతో మాట్లాడతానని, వచ్చే రోజుల్లో తన పర్యటనలలో జూనియర్ కళాశాలలను తనిఖీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు కేవలం అడ్మిషన్లు తీసుకునే వరకే తర్వాత వారు క్లాసులకు హాజరు కావడం లేదని ప్రిన్సిపాళ్ళు కలెక్టర్‌తో పేర్కొన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు తరగతులు నిర్వహిస్తామని ఆ తర్వాత బస్సులు లేకపోవడంతో విద్యార్థులు మద్యాహ్నం 3 గం.లకే వెళ్ళిపోతున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సలాం, ప్రిన్సిపాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని పురపాలక పరిపాలన,పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాదు నుండి జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు,మున్సిపల్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.దీనికి అనుగుణంగా సరిపడినంత సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు.మహిళా శక్తి క్యాంటీన్లు గ్రౌండింగ్ సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వీడియో కన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ ఎల్,ఆర్.ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా పీడీ సుభాష్,నిర్మల్,ఖానాపూర్,బైంసా మున్సిపల్ కమిషనర్లు రాజు,మనోహర్,రాజేష్ కుమార్‌లు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



**ప్రజాపక్షం/వీణవంకః** భర్త అనుమానంతో వేధిస్తున్నాడని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఆకుల తిరుప(37) అనే మహిళ తన భర్త తనను రోజూ శారీరకంగా, మానసికంగా వేధజస్తూ అనుమానం పెంచుకున్నాడని, జీవితంపై విరక్తి చెంది పది రోజుల క్రితం పురుగుల మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించిందని, తన బిడ్డ చావుకు అల్లుడు ఆకుల రాములు కారణమని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తోట తిరుపతి తెలిపారు.

# భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్య పరిష్కారం



**పజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రజాపక్షం జాతీయ్ దినపత్రికలో "మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ వార్త కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారయంత్రాంగం, జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గొల్లపల్లి జగిత్యాల మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ గొల్లపల్లి రోడ్డు తిమ్మాపూర్ వద్ద పైపు లైన్ లీకేజీతో నీరు సంవత్సరం నుంచి వృథాగా పోతుందని అధికారులకు చాలాసార్లు పిర్యాదు చేయగా మిషన్ భగీరథ అధికారులు స్పందించడం లేదని తిమ్మాపూర్ గ్రామస్తులు, పరిసర గ్రామల రైతులు తెలిపడంతో ప్రజాపక్షం జాతీయ దినపత్రికలో ఈ నెల 3 వ తేదిన మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ వార్త కథనానికి ఎట్టకేలకు దిగివచ్చిన మిషన్ భగీరథ అధికారయంత్రాంగం సోమవారం రోజున పైపు లైన్ లీకేజీ పనులను మొదలుపెట్టడం జరిగిందని గురువారం రోజున పూర్తి చేయడం జరుగిందని జగిత్యాల మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు. మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ సంవత్సరం నుంచి ఉండటంతో పలు రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొన్నామని పైపు లైన్ లీకేజీ సమస్య పరిష్కారం కావడంతో ప్రజాపక్షం జాతీయ దినపత్రిక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజాపక్షం జాతీయ దినపత్రిక ముమ్మందు ప్రజల సమస్యల పట్ల అక్షరాయుద్ధం చేసీ ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, తిమ్మాపూర్ గ్రామస్తులు, పరిసర గ్రామల రైతులు కోరారు.

ప్రజాపక్షం ఎఫెక్ట్

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గోగూరి శ్రీనివాస్‌రెడ్డి సద్దుల బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని పూలతో పేర్చాడు,తన అభిమానాన్ని చాటుకునే విధంగా చేసిన బతుకమ్మ ప్రత్యేకార్షణగా నిలిచింది,గత సంవత్సరంలో కూడా హస్తం గుర్తు బతుకమ్మకు పేర్చాడు.అందుకు కాంగ్రెస్ అభిమానులు,ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూలబతుకమ్మ పేర్చిన తన కళాకృతి సెంటర్ ఎట్రాక్షన్‌గా ఎల్లారెడ్డిపేటలో నిలిచింది,గోగూరి శ్రీనివాస్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.



**ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు.భుధవారం రోజున తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రక్కన గౌరమ్మను పసుపుతో తయారుచేశారు.గౌరిదేవిని పూజించిన అనంతరం ఆడవారు పసుపును చెంపలకు రుద్దుకున్నారు.రాక్షసుడిని చంపి అలసిపోయిన అమ్మవారికి పాశాలు,నైవేధ్యం సమర్పించడం అనవాయితి.తొమ్మిదవ రోజైన సద్దుల బతుకమ్మ పేరుతో పులిహోర,చిత్రాన్నం,నువ్వుల సద్ది,కొబ్బరిసద్ది,పెరుగన్నం వంటి నైవేద్యం సమర్పించారు.చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున మహిళలు ఆటలు,పాటలు పాడుతూ బతుకమ్మను మండలంలో పంచాయితి అధికారులు ఏర్పాటు చేసిన గిద్దచెరువు ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో మహిళలు,చిన్నపిల్లలు తారతమ్య భేధాలు లేకుండా అందరు కలిసి తమతో తెచ్చుకున్న సద్దిని అల్పహారం చేశారు.ప్రజాప్రతినిధులు తోట ఆగయ్య,సింగిల్విండో అధ్యక్షులు గుండారపుకృష్ణారెడ్డి,కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఘాట్ వద్ద పర్యవేక్షించారు.







**చందుర్తి :** పువ్వులను దేవుళ్ళు గా పూజించే గొప్ప సంస్కృతి గల బతుకమ్మ పండగ తెలంగాణలో ఎంగిలి పూల తో మొదలై సద్దులతో ముగుస్తుంది.ఎనిమిది రోజుల ఆట పాటల అనంతరం గురువారం చందుర్తి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.గురువారం వేకువ జామునే అన్నాదమ్ములందరు పువ్వుల కోసం చేను,చెలకలు,అడవుల బాట పట్టారు.అనంతరం ఆడపడుచులు తీరొక్క పూలతో(గునుగు,తంగేడు,పట్టకుచ్చులు,బంతి)బతుకమ్మలని అందగా పేర్చి ,పిండి వంటలు తయారు చేశారు.సాయంత్రం సమయంలో గ్రామాల్లోని కూడల్ల వద్ద బతుకమ్మలను ఉంచి చూడ చక్కని ఆటలు ఆడి పాటలు పాడారు.ఆ తర్వాత 'పోయి రా గౌరమ్మ పోయి రావమ్మ' అంటూ గౌరమ్మ పాటలతో స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి,వాయినాలందించుకున్నారు.మండల కేంద్రంలోని బతుకమ్మ వేడుకల్లో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే ఆయా గ్రామాల్లోన్ని మాజీ ప్రజాప్రతినిధులు,ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.





**ముస్తాబాద్ :** సద్దుల బతుకమ్మ పండుగను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. గ్రామ కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మల చుట్టు మహిళలు, యువతులు సంతోషంగా ఆడిపాడారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ,.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. అనంతరం చెరువులు, మానేరు వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినం ఇచ్చి పుచ్చుకుని వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు.



**చిగురుమామిడిః** బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అందాల బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడపడుచుల ఆటపాటలతో చిగురుమామిడి మండలం లోని గ్రామాలన్నీ మారు మ్రోగాయి. గునుగు పువ్వులు, తంగేడు తామరలు, చామంతి, వనితల చిరునవ్వులతో గౌరమ్మ తల్లి పరవశించిపోయింది. పూల పండుగలో చిన్న పెద్ద ఏకమై బతుకమ్మ ఆటల్లో మునిగి తేలారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాల్లో అతి ముఖ్యమైన పండుగలో ఒకటైన బతుకమ్మ పండుగ, ఉత్సవాల్లో భాగంగా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, ఇందుర్తి, రేకొండ, బొమ్మనపల్లి, కొండాపూర్, చిన్న ముల్కనూర్, ముదిమాణిక్యం, ఉల్లంపల్లి, పీచుపల్లి తదితర గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రతి సాయంకాలం బతుకమ్మ సంబరాలు జరుపుకున్న మహిళలు చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలకు అందంగా ముస్తాబయ్యారు. ఉదయం నుంచే రంగురంగుల పూలను సేకరించి తమ అభిరుచికి ఏర్పాటుగా అందంగా బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తాము పేర్చుకున్న అందమైన బతుకమ్మలతో సాయంత్రం యువతులు, మహిళలు తెలంగాణ సాంప్రదాయ గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా బతుకమ్మలు ఆడారు. ఆడపడుచులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిస్తూ తమని తాము మైపరిచిపోయారు. అనంతరం ఊరి చివరలో ఉన్న చెరువు వద్ద అక్కడ ఏర్పాటు చేసిన మైదానం వద్దకు పెద్ద ఎత్తున బతుకమ్మతో మహిళలు చేరుకుని బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలు ఉత్సాహం గా ఆటపాటలతో బతుకమ్మ మైదానం డిజె, డప్పు చప్పుళ్ల మధ్య మారుమ్రోగింది. మహిళలు బతుకమ్మ వద్ద రాత్రి పొద్దు పోయే దాకా ఆడిపాడారు. ఆటపాటల అనంతరం బతుకమ్మను గౌరమ్మ తల్లిని మహిళలు నిండుమనసుతో సాగనంపారు. నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. తెచ్చుకున్న ఫలహారాలు పంచి పెట్టుకున్నారు. ఊర చెరువుల వద్ద ఆడుతున్న బతుకమ్మ ఆటలను వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. అంతకుముందు ప్రసిద్దిగాంచిన సుందరగిరి కోర మీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా పెద్ద ఎత్తున మహిళలు చేరి బతుకమ్మ ఆటలాడారు.



**ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లితో పాటు మండల వ్యాప్తం గా ఉన్న గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడలిలో సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి డబ్బు చప్పులతో బతుకమ్మలు నెత్తిన ఎత్తుకొని ర్యాలీగా వెళ్లి బతుకమ్మలు ఒకేచోట పెట్టుకొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరూ బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. సాయంకాలం వర్షం కురిసినప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకలలో ఎలాంటి గొడవలు జరగకుండా ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వేడుకలను పరిశీలించారు.

**చొప్పదండిః** చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని ప్రతి ఇళ్లు పూల పరిమళంగా మారింది. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన తొమ్మిది రోజుల సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వాడవాడలా కోలాటాలు, ఆటపాటల మధ్య మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. తంగేడు, గునుకు పూలు, బంతి పూలు, పట్టుకుచ్చులతో పాటు వివిధ



రకాల ప్రకృతి పూలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో.. అనే ఈ సాగే పాటలో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమానురాగాలు, ఆప్యాయత, భక్తి, భయం , చరిత్ర, పురాణాలు మేళవించాయి. బతుకమ్మలను ఆయా గ్రామాల చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం మహిళ్లు వాయినాలు ఇచ్చిపుచ్చుకుని ఫలహారాలు ఆరగించారు.





**కరీంనగర్ ప్రతినిధిః** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులందరూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు ఆడిపాడి సందడి చేశారు. నగరంలోని వాడవాడలా మహిళామణులు, యవతిలు తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాన్ని చాటుతూ బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రాలను ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో పాటు కోలాటాల మధ్య సందడి చేశారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయగా ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు. యువతిలు సెల్ఫీలకు ఉత్సాహం చూపారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ఘాట్ల వద్ద విద్యుత్ దీపాలు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ట్ లైట్లు , లైటింగ్‌లు , బల్బులు ఏర్పాటు చేశారు. అక్కడక్కడా చిరుజల్లులతో వర్షం అంతరాయం కలిగించినప్పటికీ మహిళలు ఉత్సాహంతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ మానేరు తీరంలో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుని సత్తిపిండి, ఇతర పిండివంటల పలహారాలు ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందంగా గడిపారు.




**కామారెడ్డి ప్రతినిధిః** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా, జిల్లాకేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా గురువారం జరిగింది. వేలాది మంది మహిళలు, ఆడపడుఉలు పువ్వుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఊరు, వాడ బతుకమ్మ పాటలతో, ఆటలతో మార్మోగింది. గ్రామాలలో, జిల్లాకేంద్రంలో పూల పాటలు, మహిళలు ఆటలు కన్నుల పండువగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పండగను గ్రామ గ్రామాన సంతోషంగా జరుపుకున్నారు. తీరొక్క పూలు, పాటలతో వాడ వాడల్లో బతుకమ్మ పాటలు, మహిళల ఆటలతో మార్మోగాయి, మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు బతుకమ్మ పండగను సంతోషంగా జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు, మహిళలకు సహకరించారు. ఒకరినొకరు వాయినాలు అందజేసుకున్నారు.

# దసరా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** మండల ప్రజలందరూ దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముత్తారం ఎస్సై నరేష్ అన్నారు. గురువారం ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లోని దసరా పండుగను పురస్కరించుకొని జమ్మి చెట్టు జరిగే వేడుకల ప్రదేలను ఎస్ఐ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు దుర్గామాత, దసరా ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మన రాష్ట్రంలో అత్యంత ప్రధాన మైన గొప్ప పండుగ దసర అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఐకమత్యంతో శాంతియు తంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా మండల ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు.

## విద్యార్థినికి అభినందన



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన పసెడ్ల సహస్ర ఇంటర్ శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ కాలేజ్ విద్యార్థిని మౌంట్ పతాల్స్ పర్వతాన్ని అధిరోహించి తన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కుమార్ గౌడ్ విద్యార్థిని సహస్రను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పులి ప్రసన్న హరికుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని సహస్ర రానున్న రోజులలో మరింత అత్యంత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని భవిష్యత్తు విద్యార్థి తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. విద్యార్థిని సహస్ర అనుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పులి ప్రసన్న హరికృష్ణ కుమార్ గౌడ్ భరోసా ఇచ్చారు. సహస్రకు పలువురు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ తో పాటు పోరండ్ల చంద్రమోహన్ గౌడ, సంఘం జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్,విద్యార్థిని తండ్రి జయరాజ్ ,తదితరులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## హమాలీలకు దసరా బోనస్ అందజేత

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గురువారం రోజున అదనపు కలెక్టర్ ఛాంబర్ లో దసరా బోనస్ MLS పాయింట్ హమాలీలకు జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని,హమాలీలకు ఒక్కరికి రూపాయలు 6,500 చొప్పున, స్వీట్ 800 మొత్తం 7300 రూపాయల చెక్కును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యాంప్రసాద్ లాల్ చేతుల మీదుగా గా అందించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/బుగ్గారం :** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, అలాగే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి అన్నారు. గురువారం బుగ్గారం మండలంలోని గోపాలపూర్ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని గ్రామస్థులతో శాంతిసమావేశాన్ని బుగ్గారం ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ధర్మపురి సిఐ నర్సింహరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థలను ఉద్దేశించి ధర్మపురి సిఐ మాట్లాడుతూ దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలు కలిసిమెలిసి ఉండాలని సిఐ సూచించారు. ధర్మపురి సర్కిల్ పరిధిలోని ప్రజలకు సిఐ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిదిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ కువచ్చి తనను నేరుగా కలవవచ్చని అన్నారు. విజయదశమి పండుగను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే పదవులు



**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు దక్కుతాయని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం వర్ని మండల కేంద్రంలో మార్కెట్ కమిటి పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపి సురేష్ షెట్కార్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా, వైస్ ఛైర్మన్ కొత్తిమీర్‌కర్ లక్ష్మ ణ్ ప్రమాణ స్వీకారం సమయంలో వర్షం కురవడంతోవర్షంలోనే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పోచారం మాట్లాడుతూ నేను స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే జూన్ 12న కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి ప్రతి మండలంలో తన చేరికను కొంతమంది స్వాగతించిన మరికొంతమంది స్వార్థపరులు వ్యతిరేకించారన్నారు. తన మొదటి బలగం పాత కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యమిస్తు వారికి పదవులు కట్టబెట్టడం జరుగుతుందని, ఇటీవల కోటగిరి మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా గైక్వాడ్ హనుమంతును, వర్ని మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా సురేష్ బాబా ఎన్నో ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ జెండా మోసే పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేసిన కార్యకర్తకు గుర్తింపు ఇవ్వాలని ఉద్దేశంతో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి సంప్రదింపులు జరిపి కులకర్ణి సురేష్ బాబాను వర్ని మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశాలతో నియమించడం జరిగిందన్నారు. వర్ని మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పదవిని సైతం కొత్తిమీర్‌కర్ లక్ష్మ ణ్‌కు కట్టబెట్టడం, పాలకవర్గంలో ఎనిమిది మందికి పాత కాంగ్రెస్ కార్యకర్తలకి ఇవ్వడం జరిగిందన్నారు.

# పలు దేవాలయాలు సందర్శించిన ఎమ్మెల్సీ అభ్యర్థి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మండలంలోని గర్రెపల్లి గ్రామంలో గురువారం కరీంనగర్,ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గామాత మండపం వద్దకు వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ దుర్గ మాత ఆశీస్సులు హనుమాన్ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తనను బలపరచాలని ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ అభ్యర్థించారు. పట్టబద్రులు తప్పకుండా తమ యొక్క ఓటు హక్కును ఎన్రోల్మెంట్ చేసుకోవాలని సూచించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మేధావులు ఉద్యోగస్తులు పట్టబద్రులు తనను ఆశీర్వదించాలని పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ కోరారు. ఆయన వెంట గర్రెపల్లిమాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ తో పాటు పోరండ్ల చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నక్క వాగుపై తాత్కాలిక రహదారికి మోక్షం



**ప్రజాపక్షం/వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు ఇటీవల భారీ వర్షాలకు పొంగిపొర్లింది. నక్కవాగువాగు పై నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేపడుతూ ఉండటంతో తాత్కాలిక రహదారి చెడిపోయింది. గత కొన్ని రోజులుగా ఆయా గ్రామాల ప్రజలతో పాటు హనుమాజీపేట గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా ఇబ్బందులను గ్రహించిన స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో తాత్కాలిక పనులు ప్రారంభమయ్యాయి. ఆదర్శ ఆదేశాలతో సంబంధిత కాంట్రాక్టర్ తాత్కాలికంగా మట్టితో రహదారిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఇన్ని రోజులుగా తాము పడిన కష్టాలు, బాధలు తాత్కాలిక రహదారితో తీరనున్నాయని స్థానిక గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహా గౌరీ అలంకారంలో అమ్మవారు



**ప్రజాపక్షం/వేములవాడ:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాగౌరీ అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హోమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద దుర్గాష్టమి సందర్భంగా శ్రీ చండీ కలశ ప్రతిష్ట, చండీ హవన కార్యక్రమాలు జరిగాయి. రాత్రి మహిషాసుర మర్దిని అమ్మవారికి మహా పూజ నిర్వహించారు.

## బోనాల సమర్పణ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** దసరా నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకుని మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి ఆలయంలోని అమ్మవారికి సమర్పించారు. అలాగే సాయంత్రం వేళ రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు కోలాటాలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మను నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చౌడారపి శ్రీనివాస్ గుప్తా, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మేడి రాకేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సంగం శ్రీనివాస్ గుప్తా, క్యాషియర్ మేడి శివ సాయి గుప్తా, ఆర్యవైశ్య సంఘం మహిళలు, సభ్యులు తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేను దేవి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే అమ్మవారి సన్నిధిలో భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి కమిటీ సభ్యులు తోట రవీందర్, నాంపల్లి మారుతి, కైరా రాములు, పొలాస రాజయ్య చారి, మద్దెనపల్లి రాజ్ కుమార్, తోట రాజశేఖర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు, మహిళలు భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామంలోని దుర్గామాతను హుజురాబాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకుని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంతో మంది జీవితాలను మార్చిన గొప్ప వ్యక్తి



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు రతన్ టాటా మృతికి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ రావు మాట్లాడుతూసుప్రసిద్ధ వ్యాపారవేత్తగా, అజాతశత్రువుకు శత్రువుగా పేరు గాంచిన రతన్ టాటా మరణం అందరినీ కలిచివేసిందని.ఆయన వయసు 86 ఏళ్ల రతన్ టాటా తన శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సు కోసమే ఎక్కువగా పనిచేశారు. టాటా సంస్థను నిర్మించి పెంచిన ఆయన ఈరోజు మన మధ్య లేరనేది చాలా బాధకరం అన్నారు. కరోనా సమయంలో ఎంతగానో సహాయం చేసిన వారి సేవలను తెలంగాణ రాష్ట్రం మరువదని అన్నారు.రతన్ టాటా ఒక్కసారిగా దేశవ్యాప్తంగా అందరూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## ఆర్థిక సాయంతో స్నేహితుల ఉదారత



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి (కన్ని) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా తన తోటి స్నేహితులైన క్రికెట్ టీం సభ్యులు గురువారం వారి కుటుంబాన్ని రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. యువతకు ఇలాంటి ఆలోచన రావడంపై గ్రామస్తులు అభినందించి ముందుకు సాగాలని కోరారు.

## హైమాస్ట్ లైట్ల ప్రారంభం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు పరిధిలో ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను వార్డు ప్రజలందరితో కలిసి ప్రారంభించారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో ఈ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పట్టణంలో కేంద్రమంత్రి ఎంపి నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, నాయకులు గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, తాడూరి శివర, చల్ల అనుష్, జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, జాగిరి సాయి, గణేష్, వార్డు ప్రజలు మెరుగు ఓదెలు , గుర్రం ఆనందరెడ్డి, ఎన్నం మునిందర్, ఇప్పనపెల్లి రాజేశం, బద్దం రాంరెడ్డి, అరుకాల లక్ష్మి నారాయణ, మామిడాల రమేష్, కోమాకుల శంకరయ్య, దూస స్వామి, అనుపురం లింగయ్య, దండె రాజయ్య, అడిగొప్పుల రాము, తుమ్మ సంపత్, బుచ్చయ్య, సత్యం తదితరులున్నారు.

## ముగిసిన బేతిగల్ క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టె పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. చివరి రోజు ముఖ్య అతిధిగా వీణవంక ఎస్సై తోట తిరుపతి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.5000 ఫ్రెండ్స్ ఎక్స్ ఐ, రెండవ బహుమతిగా ఎస్వి వారియర్స్ రూ.2500 గా బహుకరించారు. ఈ సంధర్భంగా గొట్టె పుల్లయ్య మాట్లాడుతూ బేతిగల్ గ్రామంలో యువత క్రీడల మీద శ్రద్ధ చూపినట్లయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ యువత ప్రతి క్రీడలో ముందడుగు వేసి వారి ప్రతిభను కనబరిచినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో శరీర ధృడత్వం మెరుగవుతుందన్నారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ధర్మపురి సిఐ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** దేవి నవరాత్రోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో కొండ మీద ఉన్న శ్రీ దుర్గ భవానీ నవరాత్రుల సందర్భంగా గురువారం రోజు గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్‌తో కలిగి ధర్మపురి సిఐ రామ్ నర్సింహ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవానీ దీక్ష స్వాములు అందరితో అమ్మవారి విశిష్టత తెలుసుకుని ప్రశాంతంగా గడిపిన సిఐ రామ్ నర్సింహరెడ్డి, ఎస్సై సతీష్‌ను ఆలయ అర్చకులు ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి అమ్మవారిని శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాభవానీ ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భవానీ దీక్షా స్వాములు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీలతో కాలం ఎల్లదిస్తున్న జగిత్యాలా......!

### ఆహారంలో నాణ్యత ఎది...?

### జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ బాధ్యాతలేవి...?



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంగా ఐనప్పటినుంచి నిత్యం పలు పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి జగిత్యాలకు వచ్చి వెళ్ళే జనాల సంఖ్య అమాంతం పెరిగింది. ఇదే అదునుగా చేసుకొని చిన్న చిన్న హోటల్స్ నుంచి పెద్ద పెద్ద రెస్టారెంట్స్ లోను నాణ్యతప్రమాణాలు పాటించడం లేదు అనే నిజాలు బైటకు పొక్కుతున్నాయి. ప్రజల ప్రాణాలతో హోటల్ యాజమానులు చెలగాటమాడుతున్నారని ఈ కల్తీ ఆహారం తిన్నవారికి ఒక్కొకరికి ఒక్కో అనారోగ్య సమస్య ఉంటుందని, వేరే ప్రాంతలవారు కల్తిలతో కాలం ఎల్లదిస్తున్న జగిత్యాలా.....అని ఆరోపణలు కూడా చేస్తున్నారని సమాచారం. జగిత్యాల హోటల్స్ ఆహారంలో నాణ్యత ఎది....? జగిత్యాల జిల్లా కేంద్రానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చి వెళ్ళేవారు నిత్యం వేలాది సంఖ్యలో జనాలు హాస్పిటల్స్, బ్యాంక్, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ కానీ, షోరూమ్స్, ఆటోమొబైల్స్ పనుల మీద, ఇలా చెప్పుకుంటు వెళ్తే చాలా పనుల నిమ్మిత్తం వస్తూ పోతుఉండే వారి సంఖ్య అంతకు ముందు కంటే అధికమేనని స్థానికులు చెప్తున్నారు. సమయం తక్కువ ఉండడంతో ఏదో ఒక హోటల్లో తిని పని పూర్తి చేసుకొని వెళ్ళటానికి ప్రయత్నించే వాళ్ళు కొందరు ఐతే చాలా దూరం నుంచి వచ్చామని ఓ మంచి రెస్టారెంట్ కి వెళ్ళి తినేసి వెళదాం అనుకునే వారు మరికొందరు. చిన్న హోటల్స్ నుంచి పెద్ద పెద్ద రెస్టారెంట్స్ లలో తినే జనాలకు చేదు అనుభవాలే ఎదురైతున్నాయని చెప్పక తప్పదు. జగిత్యాల హోటల్స్ లలో ఆహారంలో నాణ్యత ఎది...? అని క్వాలిటీ లేని ఫుడ్ వడ్డీస్తున్నారని కస్టమర్స్ మొత్తుకుంటున్నా జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు అనే విమర్శలు ఉన్నాయి.జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ బాధ్యాతలేవి....? జగిత్యాల జిల్లా కేంద్రంలోని చిన్న చిన్న హోటల్స్ నుంచి పెద్ద పెద్ద రెస్టారెంట్లలోని ఆహారం కల్తిలతో కాలం ఎల్లదిస్తుది అనే విమర్శలు జగిత్యాలకు ఘనంగా ఉన్నాయి. జగిత్యాలలో కొన్నీ కొన్నీ ముఖ్యమైన ఏరియాలోని కరీంనగర్ రోడ్డు, న్యూ బస్ స్టాండ్ ఏరియా, చౌరస్తాలో, నిజామాబాద్ రోడ్డు, రాజీవ్ బైపాస్ రోడ్డుకు ఉన్న హోటల్స్, న్యూ బస్ స్టాండ్ నుంచి ఓల్డ్ బస్ స్టాండ్ రూట్, తహసిల్ చౌరస్తాలో, ఓల్డ్ బస్ స్టాండ్, గోల్లపెల్లి రోడ్డు ఏరియాలో ఉండే హోటల్స్ లలో ఫుడ్ చాలా ఘోరంగా ఉంటుందని డబ్బులు ఎక్కువ మొత్తంలో వసూలు చేసిన్నప్పుడు ఫుడ్ క్వాలిటీగా ఉండడం లేదని, జగిత్యాల హోటల్స్ లలో కిచెన్స్ లోపల చూస్తే చెత్తకుప్పను తలపిస్తాయని, హోటళ్ల పై జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేస్తున్నారా..? చేసిన హోటల్ తూ తూ మంత్రంగా తనిఖీలు కొందరు ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఏ హోటల్ కిచెన్ లో చూసిన అపరిశుభ్ర వాతావరణం, కుళ్లిపోయిన మాంసం, ఊరు పేరు లేని నూనెలతో, కనీసం నాణ్యత లేని వంట సరుకులతో ఓ చెత్త కుప్పను తలపిస్తాయని, బయట మాత్రం గుమగుమలాడే బిర్యానీ అంటు పెద్ద పెద్ద హొడ్డింగులతో బోర్డులు పెట్టడం వరకే సరిపోతున్నారని ఇంత కల్తీ జరుగుతున్నా జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ అధికారుల వైఖరి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఇకనైనా జగిత్యాల జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి క్రింది స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేసి జగిత్యాల హోటల్స్ పై దాడులు నిర్వహించి కల్తిలతో కాలం ఎల్లదిస్తున్న హోటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. స్పందించని జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ : జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష గారికి జగిత్యాల జిల్లా కేంద్రంలోని చిన్న చిన్న హోటల్స్ నుంచి పెద్ద పెద్ద రెస్టారెంట్లలోని ఆహారం కల్తిలతో కాలం ఎల్లదిస్తుదని ఆరోపణలు వస్తున్నాయి అని వివరణ కోసం ప్రజాపక్షం రిపోర్టర్ కాల్ చేయగా జగిత్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. జగిత్యాల హోటల్స్ పై ఎప్పటికప్పుడు నాణ్యత పాటించాలని తనిఖీలు చేసి కల్తీ చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల తరుపున జగిత్యాల ఉన్నతాధికారులను ప్రజాపక్షం జాతీయ దినపత్రిక కోరుతుంది.

## బిస్కెట్‌లో ఇనుప తీగ



**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధిః** బార్‌బన్ బిస్కెట్ తింటుండగా ఓ ఇనుప తీగ రావడంతో పిల్లల తల్లి తండ్రులు ఖంగుతిన్నారు. కామారెడ్డి మున సిపల్ పరిధిలోని దేవునిపల్లి కిరాణా దుకాణంలో హనుమాన్‌రెడ్డి అనే వ్యక్తి తన పిల్లల కొరకు బార్బన్ బిస్కెట్లు తీసుకున్నారు. ఇంట్లో పిల్లలు బిస్కెట్లు తింటుండగా మధ్యలో ఇనుప తీగ గమనించిన తండ్రి వీడియో తీశాడు. బిస్కెట్ మధ్యలో తినుప తీగ వీడియో కామారెడ్డి జిల్లాలో వైరల్ అయింది. జిల్లాలో చుట్టుపక్కల బిస్కెట్ మధ్యలో ఇనుప తీగ వీడియో చక్కర్లు కొడుతుండడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/శంకరపట్నంః** మండల పరిధిలోని కరీంపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ నియమించినట్లు జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి తెలిపారు. ఈ సంధర్భంగా రాసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ అందుకు సహకరించిన రాష్ట్ర సలహాదారుడు ఓరుగంటి ఆనంద్, జిల్లా చైర్మన్ కుమారస్వామితో పాటు మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ఏకం చేసేందుకు ఉద్యమకారుల ఫోరం బలోపేతం చేసేందుకు పాటుపడతానని పేర్కొన్నారు.

## బతుకమ్మ సంబరాలు డేగ కన్నుతో పర్యవేక్షణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సద్దుల బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ కోరారు. పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో పోలీసులు మఫ్టీలో ఉంటారని స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. దసరా వేడుకల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మ ణ్ రావు పాల్గొన్నారు.

## దేవాలయాల పునర్నిర్మాణానికి ఆల్ఫోర్స్ అధినేత ఉదారత



**ప్రజాపక్షం/రామడుగుః** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామం లో నల్ల పోచమ్మ , హనుమాన్ దేవాలయాలను పు నర్నిర్మిస్తున్నారు. వాటి ని ర్మాణానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేసి ఉదారత చాటుకున్నారు. గోపాల్‌రావుపేట గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ.2లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి అడగగానే స్పందించి భారీ విరాళాన్ని అందజేసిన నరేందర్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వాల నిర్లక్ష్యం ఖరీదు రెండున్నర లక్షల ఆత్మహత్యలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: దేశంలో మానసిక ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మానసిక వైద్య సేవలు అందుబాటులో లేకపోవటంతో రోగులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారని, బడ్జెట్‌లో కనీసం ఒక శాతమైన బడ్జెట కేటాయించలేకపోవటం బాధాకరమని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్, సీనియర్ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ కేశవులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశం తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది, ప్రపంచవ్యాప్తంగా మేజర్ డిప్రెసివ్ డిజార్డర్స్ అత్యధికంగా ఉన్న దేశాల్లో దేశం ఒకటిగా ఉంది, దాదాపు 150 మిలియన్ల మందికి చురకైన మానసిక ఆరోగ్య సేవలు అవసరం కాగా దురదృష్టవశాత్తు మన దేశాన్ని ప్రపంచ ఆత్మహత్యల రాజధానిగా కూడా పిలుస్తారు, ఏటా 2,60,000 కేసులు నమోదవుతున్నాయి. 50 శాతం మానసిక ఆరోగ్య పరిస్థితులు 14 సంవత్సరాల వయస్సులో ప్రారంభమవుతాయి. 75 శాతం మానసిక ఆరోగ్య పరిస్థితులు 24 సంవత్సరాల వయస్సులో అభివృద్ధి చెందుతాయి. నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే 2020 ప్రకారం దేవంలో సుమారు 14 శాతం మంది ప్రజలే ఏదోక రకమైన మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని, సుమారు 45 మిలియన్ల మంది భారతీయులు డిప్రెషన్ 38 మిలియన్ల మంది ఆందోళన వ్యాధులతో, సుమారు 1శాతం జనాభా స్కిజోఫ్రేనియాతో బాధపడుతున్నారిన డాక్టర్ కేశవులు వివరించారు. సమావేశంలో రమేష్‌నాయక్, పాండు, సురేష్, విజయ, శిరీష, కావ్య, జ్యోతి, శారద, పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి వల్లే అనర్థాలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :మానసిక ఒత్తిడి వల్లే అనర్థాలు జరుగుతాయని గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 14416 అనే టోల్‌ఫ్రీ నెంబర్ టెలిమానస్ హోమ్ బోర్డును కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడితో అనేక అనర్థాలు జరుగుతున్నాయని దీనిపై జిల్లాలో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లావ్యాప్తంగా నూతన కలెక్టరేట్‌లో అక్కడక్క డిస్‌ప్లే చేయాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ రవితే ఇన్నమూరి మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని జయించాలంటే యోగ గొప్ప సాధనమన్నారు. మానసిక ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని తెలిపారు. మానసిక ఒత్తిడితో బాధపడేవారు టోల్‌ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి ఉచిత కౌన్సిలింగ్ సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బి.రాజశ్రీ, ఎన్‌హెచ్‌ఎం పోగ్రాం అధికారి డాక్టర్ రాజు, జిల్లా పీఓఎన్‌సీడీ అధికారి డాక్టర్ వినీత్‌రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు చందర్, వెంకటేష్, ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, స్వామి సులోచన, డీపీఓ విశాల కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## మూడునెలల బాబుకు అరుదైన ఆపరేషన్..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తల్లిగర్భంలో ఉన్నప్పుడే పని గుడ్డ కిడ్నీ లో సమస్య మొదలైంది బయటకు వచ్చిన తర్వాత ఆ సమస్య మరింత పెద్దదైంది.తనకే తెలియని ఆ నొప్పిని తట్టుకోలేక తమ పసిగుడ్డు ఏడుస్తూనే ఉంటే ఆ తల్లి దండ్రులు తల్లడిల్లిపోయారు.ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పోచ్చెర గ్రామానికి చెందిన పూజిత,ప్రవీణ్ దంపతులు వారి బాబు ను ఎన్నో ఆసుపత్రులకు తీసుకెళ్లారని డాక్టర్ శశికాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడో చూపించారు.చివరకు తమకు తెలిసిన వారి ద్వారా జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి చేరుకున్నారు.ఇక్కడ వైద్యులతో పలు పరీక్షలు చేయించిన తర్వాత ఆ బాబు కిడ్నీ,మూత్రనాలం మధ్యలో పీయూజే(ఎల్వి యూరెటర్ జంక్షన్) వద్ద వాపు సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించారు.ఈ మేరకు చిన్న పిల్లల శస్త్ర చికిత్స నిపుణుడు లీలాకుమార్,జనరల సర్జన్ నాళం శశికాంత్,కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్స నిపుణుడు మల్లేష్ తదితరులు కలిసి ఆ చిన్నారికి విజయవంతంగా ఆపరేషన్ చేశారు.శస్త్ర చికిత్స తర్వాత ఆ చిన్నారి కోలుకోవడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఎక్కడో హైదరాబాద్ వంటి నగరాలలో కార్పొరేట్ ఆసుపత్రులలో చేసే శస్త్ర చికిత్సలు మన నిర్మల్ లోని స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లోనే విజయవంతంగా పూర్తి చేయడం పై వారు హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి వైద్య సేవలను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి వైద్యుడు నాళం శశికాంత్ సూచించారు.

## సంస్థ స్థితిగతులు కార్మికులందరికీ తెలిసి ఉండాలి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్: సింగరేణి సంస్థకు సంబంధించిన స్థితిగతుల పైన కార్మికులందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐఎన్‌టియూసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. గురువారం శ్రీరాంపూర్ లోని ఆర్కే 5 గనిలో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ స్థితిగతులపై అవగాహనను కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈనెల 10,11వ తేదీలలో ప్రతీ గనిలో కార్మికులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మనుగడ, భవిష్యత్తు కొనసాగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎఐఎన్‌టియూసి యూనియన్ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్‌లు ఉత్పత్తి ఉత్పాదకాలతో పాటు కార్మికుల రక్షణ, సంక్షేమంపై దృష్టికి పెడుతున్నారని వివరించారు. కార్మికులు అవగాహన కలిగి ఉండాలని గనులలో ప్రతీ డిపార్ట్మెంట్లలో సదస్సులతో పాటు, సహపంక్తి భోజన విందులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యాక్షులు కలవేన శ్యామ్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ స్వామి, బ్రాంచ్ నాయకులు పిన్నంటి మల్లారెడ్డి, నీలం సదయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కేంద్రాల్లోనే సోయా పంటను విక్రయించాలి



ప్రజాపక్షం/మోర్తాడ్: రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ సోయా పంటను విక్రయించాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో గురువారం సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పదేళ్ల తరవాత మొదటిసారిగా రైతులు పంట విక్రయంలో నష్టపోవద్దని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ రెడ్డి చొరవతో వెల్పూర్‌తో పాటు కమ్మర్ పల్లి మండల కేంద్రంలోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య తెలిపారు. రైతులు తమ పంటలను కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుంకట బుచ్చన్న, కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకిట రవి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాతుపురం మహిపాల్, రంజిత్, మధులత శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉజ్వల సింగరేణి.. ఉద్యోగుల పాత్ర




ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కోల్ బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి ఉజ్వల భవిష్యత్తులో సంస్థ యొక్క ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ఏరియా ఇంజనీర్ బి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీరాంపూర్ లోని ఏరియా వర్క్‌షాప్‌లో డిజిఎం బి రవీందర్ అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రొజెక్టర్ ద్వారా కంపెనీ పనితీరు, స్థితి గతులను ఉద్యోగులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏరియా ఇంజనీర్ బి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఏరియాలో జరుగుతున్న ఉత్పత్తి ఉత్పాదకత, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో ఓబి, బొగ్గు వెలికితీత, అండర్ గ్రౌండ్ మేన్స్‌లోని ఎస్‌డిఎల్ యంత్రాలను ఉపయోగించి టన్ను బొగ్గు ఉత్పత్తి చేయ్యడానికి అయ్యే ఖర్చు లాభ నష్టాలను, యంత్రాల పని గంటల తీరును వివరించారు. ప్రమాదాలు తగ్గించడంతో పాటు సురక్షిత పని విధానాల పట్ల పద్ధతుల అమలుపై ఉద్యోగులకు తగు సూచనలు చేశారు. సింగరేణి సంస్థలో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇది వరకు ఎన్నో సేఫ్టీ మీటింగులు నిర్వహించి ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పించామని తెలిపారు. ఉద్యోగుల ప్రాణాల రక్షణ కొరకై ప్రమాదాలు జరగకుండా ఉండడం కోసం సింగరేణి కంపెనీ ఎన్నో లక్షలు కోట్ల రూపాయలు వెచ్చించి అనేక రకాల సెఫ్టీ ఎక్విప్మెంట్‌ను కొనుగోలు అధిగమించి బొగ్గును తీయాలని, ప్రతి ఒక్క ఉద్యోగి ఇదే స్ఫూర్తితో రక్షణను పాటించి కష్టపడి పనిచేస్తే సింగరేణి సంస్థల లాభాల బాటలో కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్ డిజియం మల్లయ్య, టింబర్ యార్డ్ ఇంచార్జ్ జక్కా రెడ్డి, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కె బాజీ సైదా, అధికారులు ఏరియా వర్క్ షాప్, స్టోర్ ఇంజనీర్లు, ఫోర్ మెన్లు, ఫిట్ సెక్రటరీలు సదానందం, కుమారస్వామి, ఆయా కమిటి మెంబర్స్, వర్క్‌షాప్, ఏరియా స్టోర్‌లోని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



ప్రజాపక్షం/ఎడపల్లి: చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ పట్టణంలోని కసాబ్ గల్లీకి చెందిన కళ్యాణ్ కార్ నర్సింగ్(55) అనే వ్యక్తి అనారోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు కారణంగా ఇంటి నుంచి బయటకు వెళ్లాడని గురువారం ఉదయం గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో నర్సింగ్ మృతదేహం తేలిందని తెలిపారు. మృతుడు నిజామాబాద్ వాసిగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## ఆలయ నిర్మాణ మరమ్మతులకు విరాళం

ప్రజాపక్షం/తాండూర్ : తాండూర్ గ రామ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు సమీపంలో ఉన్నటువంటి చాందాపోచమ్మ ఆలయ నిర్మాణ మరమ్మత్తుల పనులకు సంబంధించి మొత్తం 21 వేల రూపాయల విలువ గల సిమెంట్ ఇటుక, ఇసుక, సిమెంట్ బస్తాల సామాగ్రిని తాండూర్ గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎలుక రాంచందర్ గురువారం పోచమ్మ గుడి నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయ రావు, ఇదిదినేని లచ్చన్న, మొర్ల బాపు, పెర్క చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, తాండూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు

ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శక్కర్ నగర్‌లోని దోబిగల్లీలో బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు రంగు రంగుపూలతో బతుకమ్మలను పేర్చి భక్తి పాటలు పాడుతూ పూజించారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా మండలంలోని పలు గ్రామాల చౌరస్తాలు బతుకమ్మలతో నిండిపోయాయి. తంగేడు, జిల్లేడు, బంతి, చామంతి, గునక, తదితర తీరొక్క పూలతోఅందంగా అలంకరించిన బతుకమ్మ చుట్టూ చేరి మహిళలు బతుకమ్మ పాట పాడుతూ ఆడారు. అనంతరం మహిళలు శక్కర్ నగర్‌లోని కాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

### ఎడపల్లిలో

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి, ఎమ్మెల్సీ ఫారం, బాపునగర్, జైతాపూర్ తదితర గ్రామాలలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ మేరకు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు పెద్ద ఎత్తున హనుమాన్ ఆలయాల వద్దకు తరలి వెళ్లి బతుకమ్మ ఆడుతూ పాడుతూ తెలంగాణ సంస్కృతిని గుర్తు చేశారు. పిల్లలు, మహిళలు, యువతులు ఆయా గ్రామాల్లోని కూడళ్ల వద్ద చేరుకొని బతుకమ్మ ఆడారు. గౌరమ్మకు నైవేద్యాలు సమర్పించి తమ కుటుంబీకులను చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో నెలకొల్పిన దేవీమాత మండపాల వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ యేడు వర్షాలు అధికంగా కురియడంతో బతుకమ్మలను పేర్చే గునక పువ్వు, తంగేడు పువ్వు, కొరత ఏర్పడింది. దీంతో బంతి, చామంతి, గులాబీ వంటి పలు రకాల పువ్వులతోనే బతుకమ్మలను పేర్చి ఆడారు. అనంతరం ఆయా గ్రామాల శివారులలోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## పోచారం జీపీ ని తనిఖీ చేసిన ఇన్‌ఛార్జి డీఎల్‌పీఓ

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలం పోచారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బోధన్ ఇన్‌ఛార్జి డీఎల్‌పీఓ మధుకర్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఇన్‌ఛార్జి డీఎల్‌పీఓ మధుకర్ సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ర ఓడ్లపై చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆయన సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతీ,యువకులకు సన్మానం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్నూరుకాపు యువజన సంఘం ఆధ్వర్యంలో నేడు సంఘం భవనంలో సంఘానికి చెందిన కుటుంబాల నుండి ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత ఎంబిబిఎస్ అలాగే ట్రిబుల్ ఐటీ సీట్స్ సాధించిన యువతీ యువకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన మున్నూరు కాపు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పుట్టిన ఊరికి మన సంఘానికి మంచి పేరు తీసుకొచ్చి పేద ప్రజలకు ఉన్నత సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడు గాద్దు రాజభూషన్,పెద్ద సంఘం అధ్యక్షుడు పుసుపుల నరేందర్,నాలుగవ వార్డ్ కౌన్సిలర్ నాయిని సంతోష్ స్రవంతి,యువజన సంఘం క్యాషియర్ తొంటికూరి మణికంఠ,యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాదం రాకేష్, గుమ్మల రాజేందర్ చిలుకూరి ఇస్తారి,నాయిని రాజేశ్వర్,మాదాసు నాగరాజు యువజన సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిలో గుమ్మల హరీష్,పెంచాల హరీష్,నంద ప్రవళిక,ఎలిశెట్టి సునీత,ఎంబిబిఎస్ సీటు సాధించిన నంద సౌమ్య,నల్ల అరవింద్ అలాగే ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన పసుపుల సాహితీ,గుమ్మల గ్రీష్మ,సాయి వీరందరికి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.

## విఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** గత తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 81,85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వీఆర్ఏ వారసులు గంగామల్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 12 సంవత్సరాలుగా 61సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులము తాము ఉన్నత విద్యార్హతలు కలిగి ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధిలో పాలు పంచుకుని ప్రజల్లోకి తీసుకుపోవటానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. జిఓ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 265 మంది వీఆర్ఏలు మృతి చెందారని, 25 మంది వారసులు కూడా వివిధ కారణాలతో మృతి చెందారన్నారు. గత 14 నెలలుగా 2005 మంది వీఆర్ఏలు చేయాల్సిన విధులను కేవలం 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనందున తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కరుణాకర్, పాల్గొన్నారు.

## ఏకసభ్య కమిషన్‌కు తీవ్రం వ్యతిరేకత




**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణం లోని ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ ని పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం 2014 లో ఏర్పాటు అయితే ముఖ్యమంత్రి 2011 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా లెక్కల ప్రకారం కులగనన చేస్తాననడం విడ్డూరంగా ఉందని అన్నారు.జాతీయ కులగనన జరిగిన తర్వాతనే ఎస్సీ కులాలు ఉప కులాల వారి ఆర్థిక సామాజిక విద్య రాజకీయ సాంఘిక పరమైన నిర్దిష్ట గణాంకాల లెక్కలు తేలనిదే ఏకసభ్య కమిషన్ రిపోర్టు ద్వారా వర్గీకరణ చేస్తే సహించబోమని వర్గీకరణకు అనుకూలంగా ఉన్న ఏ రాజకీయ పార్టీ అయినా రాబోవు రోజులలో బొంద పెడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కుంటోళ్ళ వెంకట స్వామి,జిల్లా సలహాదారులు ఏ.రాజేశ్వర్,దొంగరి లక్ష్మణ్,టీం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ ,ప్రధాన కార్యదర్శి కె.అడెల్లు,రోడ్ల గంగన్న,అడ్డిన బోసు,రాజేందర్,పోషెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దృష్టి దినోత్సవ ర్యాలీ




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కొన్ని వందల కెమెరాల మెగాఫిక్సెల్ మన కంటి దృష్టికి సమానం. మరి అంతటి అద్భుతమైన నయనాలను కాపాడుకుందామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్‌రెడ్డి, ఆప్తమిక్ ఆఫీసర్ హరినాథ్ నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ నేత దినోత్సవం సందర్భంగా ధర్పల్లి మండల ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసిబ్బందిచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కంటితో ఈ ప్రపంచాన్ని మనం చూడగలుగుతున్నాం, కావున మన కంటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని, అలాగే దృష్టిలోపం రాకుండా చిన్నపిల్లల వయస్సు నుండి మంచి పౌష్టికాహారమైన ఆహారమందించి కళ్లను సురక్షితంగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణలత, దినేష్, సిబ్బంది కృష్ణ, పద్మ, మురళి, సంతోష్, నరేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూక్య జన్సన్ నాయక్ సుడిగాలి పర్యటన..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ పట్టణంలో ని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే మధురనగర్ లో పతిష్ఠాపించిన దేవి భవాని మండపంలో అమ్మ వారికి పూజలు నిర్వహించారు.పట్టణంలోని శివాజీనగర్ మహాలక్ష్మి ఆలయంలో దేవి భవాని మాత కి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.విజయదశమిని పురస్కరించుకొని వైభవోపేతంగా జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ పాల్గొన్నారు.ఖానాపూర్ మండలం గోసంపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని నడింపల్లి గ్రామస్తుల వారు ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన వేడుకలను నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారని వెల్లడించారు. ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు బి.జె.ఎన్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు..




**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ ముధోల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్మల్ శాఖ, లయన్స్ క్లబ్ నిర్మల్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలలో దృష్టి సంరక్షణ కాపాడుదునేందుకై అనే ఆంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్మల్ కేంద్రం అంబేద్కర్ విగ్రహ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా ప్రాంతాయ ఆసుపత్రిలో సమన్వయ కర్త డాక్టర్ సురేష్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత్ర పారా మెడికల్ సిబ్బందితో, వైద్యులంతా కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పేర్కొంటూ నేటి కాలంలో చిన్న పిల్లలు నుండి యువత వరకు సెల్ఫోన్ వ్యసనానకి లోనై తమ అమూల్యమైన సమయాన్ని టీవీల ముందు కంప్యూటర్ల ముందు సెల్ఫోన్ లతో గడుపుతూ కంటి దృష్టి లోపం( మాయోపియా) హ్రస్వ దృష్టి లోపం బారినపడుతున్నారని దానివల్ల కంటి చూపును కోల్పోతూ వారితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపారు. దీనికి విరుగుడుగా పెద్దలు వారితో సమయాన్ని గడుపుతూ, పౌష్టికాహారాన్ని అందిస్తూ సెల్ఫోన్ అనర్థాల ను యువతకు తెలియచేసే బాధ్యత అందరిపైన ఉన్నదని తెలియజేశారు. ఎల్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కంటి పరీక్షల కార్యక్రమంలో అందరూ భాగస్వాములై అంధత్వ రహిత నిర్మల్ జిల్లాను తీర్చిదిద్దాలని సందర్భంగ్గా పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో నేత్ర సంరక్షణకై నేత్రదానం మహాదానం, చక్కని చూపు మంచి భవిష్యత్తు, దృష్టి మన హక్కు నినాదాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ శృతి వాస, ఎల్ వి.ప్రసాద్ కోఆర్డినేటర్ సాయన్న, నేత్ర వైద్య సహాయ నిపుణులు ఓం ప్రకాష్, లక్ష్మీ నారాయణ, నేరేళ్ళ హన్మంత్, లయన్ చంద్రమోహన్ రెడ్డి, రవికుమార్‌రెడ్డి, నవీద్ అహ్మద్ సురాని, జ్యోతి సురేష్, ప్రవళిక, లహరి, సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలలో తెలంగాణకు స్వర్ణం..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్బాల్ 2024 25 బాల బాలికల 42వ ఛాంపియన్షిప్ పోటీలలో గత వారం రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాలలో జరిగిన పోటీలలో తెలంగాణ,పంజాబ్ బాలికల జట్లు తలపడగా 21 తో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచి,స్వర్ణాన్ని సాధించగా పంజాబ్ రెండవ స్థానాన్ని,మధ్యప్రదేశ్ మూడవ స్థానాన్ని నిలిచయని సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ జాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జట్టులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి క్రీడాకారులు పాల్గొన్నారని గెలుపొందిన తెలంగాణ జట్టుకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాట్లాడుతూ రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో దేశం తరుపున ఆడాలని క్రీడాకారులను కొనియాడారు.క్రీడాకారులను సాఫ్ట్బాల్ జిల్లా అసోసియేషన్ చైర్మన్ సభ్యులు పలువురు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత...



**ప్రజాపక్షం/కుంటాల:** మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన గైని రాందాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.బాధిత కుటుంబానికి గురువారం కుంటాల మండల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది కలిసి తమవంతుగా రూ.41000 ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎంపీడీవో టి.లింబాద్రి,ఎంపీఓ అబ్దుల్ రహీం, ఏపీవో గట్టుపల్లి నవీన్,కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు కాల్వ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ..

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మండలంలోని కాల్వ గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు.డాక్టర్ రమేష్ రెడ్డి సూపర్ ఫెసిలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య పరీక్ష నిర్వహిస్తూ ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని ,ఎమర్జెన్సీ పేషంట్లను ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి,తగిన మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్,న్యూరాలజీ,ఆర్థోపెటిక్,స్త్రీ వైద్యనిపులు పాల్గొంటారు అని అన్నారు.ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని అన్నారు.

## గల్ఫ్ కార్మికులు బీమా దీమా



**ప్రజాపక్షం/మాక్లూర్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కుటుంబాల సంక్షేమంలో భాగంగా గల్ఫ్‌లో నివసిస్తున్న కార్మికుల హఠాత్ మరణం చెందితే ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని గల్ఫ్ కార్మికుల కోసం కల్పిస్తుంది. ఇందులోభాగంగా గల్ఫ్‌లో నివసిస్తున్న వారి వివరాలను గురువారం మాక్లూర్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ గ్రామాన గల్ఫ్‌లో నివసిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా ముత్యంపల్లి గ్రామంలో సెక్రెటరీ సౌమ్య ఆధ్వర్యంలో గల్ఫ్‌లో నివసిస్తున్న అర్హులైన కార్మికుల వివరాలు సేకరిస్తున్నారు. గ్రామం నుండి పూర్తి వివరాలు గల్ఫ్ కార్మికుడైన సుమన్ పంచాయతీ కార్యదర్శి తెలియజేసి నమోదయ్యే విదంగా చర్యలు తీసుకుంటున్నాడు.